News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :208 | ఖమ్మం | సోమవారం సెప్టెంబర్ 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# స్థానిక సమరమే లక్ష్యం..

## 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక
- గతంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే సభ నిర్వహణ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు.

దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు.

**కామారెడ్డి వేదికనే ఎందుకు ఎంచుకున్నారంటే?**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు...

# రేవంత్ రెడ్డి కీలక సమావేశం



- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు
- సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో పెరిగిన రాజకీయ ఉత్కంఠ


తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను

వివరాలు 2లో..

# క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్ రెడీ

వైద్య రంగంలో ప్రతీ కొత్త ఆవిష్కరణ మానవాళికి కొత్త ఆశలను నింపుతుంది. ఆ కోవలోనే రష్యా ఇటీవల అభివృద్ధి చేసిన 'ఎంటెరోమిక్స్' క్యాన్సర్ వ్యాక్సిన్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి చికిత్సలో ఇప్పటివరకు పలు

వివరాలు 2లో..



# వరంగల్‌లో కుంభవృష్టి

## రెండు గంటల వ్యవధిలో కాలనీలు, రహదారులు జలమయం



వరంగల్ నగరంలో ఆదివారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి కాలనీలు జలమయమయ్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. పాపయ్యపేట ఎస్సీ కాలనీలోని ఇళ్లలోకి వరదనీరు చేరడంతో

వివరాలు 2లో..

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు



## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

వివరాలు 2లో..

అవసరమైతే ప్రభుత్వంపై

# పోరాటం చేస్తా

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



- మునుగోడు కోసం అవసరమైతే ప్రభుత్వంపై పోరాడతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి హామీ ఇచ్చారన్న కోమటిరెడ్డి
- ఆలస్యమైనా మంత్రి పదవి కోసం ఎదురుచూస్తానన్న కోమటిరెడ్డి

తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం వేడెక్కాయి. పార్టీల మధ్యనే కాకుండా, పార్టీలలోనూ అంతర్గత కలహాలు, పదవుల కోసం పోటీ, ప్రకటనలు రాజకీయ వేడిని రాజేస్తున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ నేత కవిత చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ నేతలకే ఇబ్బందికరంగా మారగా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. "మునుగోడు

వివరాలు 2లో..

# జిన్ పింగ్ తో భేటీ కానున్న ట్రంప్



అమెరికా : అడ్డు అదుపు లేని టారిఫ్ లతో భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తిస్తోన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాను బద్ధశత్రువుగా పరిగణిస్తూ ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న దేశాలన్నింటి పైనా విరుచుకు పడుతున్నారు. ఈ టారిఫ్ అనంతరం

వివరాలు 2లో..

# దేశం కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం ఓటేయండి

## ఎంపీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిపించాలని ఎంపీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి లేఖ
- ఈ ఎన్నికలకు విప్ వర్తించదని, రహస్య ఓటింగ్ ఉంటుందని వెల్లడి
- అంతరాత్మ ప్రబోధం మేరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచన
- పార్లమెంటరీ సంప్రదాయాలను పరిరక్షిస్తానని హామీ
- దేశంలో ప్రజాస్వామ్య హక్కులు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన



వివరాలు 2లో..



# అల్లాహ్ కోరుకుంటే నెక్స్ట్ 60 జెట్లు కూల్చేస్తాం

## భారత్ కు పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ వార్నింగ్

**పాకిస్తాన్ :** పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అధికారి మరోసారి భారత్ పై కీలక వ్యాఖ్యలు చేసారు. పాకిస్థాన్ లో సెప్టెంబర్ 6 న డిఫెన్స్ డే సందర్భంగా పాకిస్థాన్ లోని ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ దళాలు పరేడ్ లు, విన్యాసాలు నిర్వహించాయి. ఈ సమావేశంలో పాకిస్థాన్

వివరాలు 2లో..

# ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని సందర్శించిన లోకేష్

కర్ణాటక, సెప్టెంబర్ 07: కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగళ తాలూకా లోని ప్రముఖ సామాజిక- ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. క్షేత్రం లోని కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72 వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేష్ కోరగా పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.

# గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# దేశం కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం ఓటేయండి

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచిన ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పార్లమెంటు సభ్యులకు కీలక విజ్ఞప్తి చేశారు. దేశంపై ప్రేమ ఉంటే, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే తపన ఉంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇది కేవలం వ్యక్తిగత మద్దతు కోసం కాదని, భారత గణతంత్ర స్ఫూర్తిని నిలబెట్టడం కోసం వేసే ఓటు అని ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు ఆదివారం ఆయన ఒక లేఖ రాశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ విప్ జారీ చేయదని, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుందని గుర్తుచేశారు. అందువల్ల, ప్రతి ఒక్కరూ తమ అంతరాత్మ ప్రబోధం మేరకే నడుచుకోవాల్సిన నైతిక బాధ్యత ఉందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.
ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్నాయని, పౌరుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తనకు అవకాశం ఇస్తే, మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్ఫూర్తిగా తీసుకుని జాతీయ ప్రయోజనాలను కాపాడతానని హామీ ఇచ్చారు. నిష్పక్షికంగా వ్యవహరిస్తూ పార్లమెంటరీ సంప్రదాయాలను, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరిస్తానని భరోసా ఇచ్చారు.తాను తక్షణ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని ఆయన స్పష్టం చేశారు. కేవలం నిబంధనల అమలుకే పరిమితం కాకుండా, చర్చల పవిత్రతను కాపాడటం తన బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన గణతంత్రాన్ని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# వరంగల్‌లో కుంభవృష్టి

- మొదటి పేజి తరువాయి

నిత్యావసర వస్తువులు తడిసిపోయాయి. నిద్ర లేవగానే ఇళ్ల ముందు వరద ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరంగల్ రైల్వే అండర్‌బ్రిడ్జి కిందకు వరద చేరి చెరువును తలపించింది. అదే సమయంలో మహబూబాబాద్ నుంచి వరంగల్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు నీటిలో చిక్కుకుంది. దాని వెనకాల అన్నారం నుంచి వరంగల్‌కు వస్తున్న బస్సు పక్కన కొత్తగా నిర్మించిన మరోదారి (ఎదురుదారి) గుండా వెళ్లి వరదనీటిలో ఆగిపోయింది. ఓ ఆటో సైతం వరదలో మునిగింది. రెండు బస్సుల్లో ఉన్న ప్రయాణికులు ఆందోళనతో కేకలు వేశారు. ద్విచక్ర వాహనదారులు చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మిల్స్‌కాలనీ పోలీసులతోపాటు, ఇంతేజార్‌గంజ్ సీఐ షుకూర్, సిబ్బంది అక్కడికి చేరుకొని రెండు ఆర్టీసీ బస్సుల్లో ఉన్న ప్రయాణికులను తాళ్లు, తలుపు చెక్కల సాయంతో వరదనీటి నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం బస్సులను గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ డీఆర్ఎఫ్ మాన్‌సూన్ రెస్పాన్స్ బృందాలు క్రేన్ సాయంతో బయటకు తీశాయి. మిగతా బస్సులను దారి మళ్లించారు. ఈ మార్గంలో ఉదయం 8.30 గంటల నుంచి రాకపోకలు స్తంభించగా.. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పునరుద్ధరించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు... రేవంత్ రెడ్డి కీలక సమావేశం

- మొదటి పేజి తరువాయి

నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఉన్న మార్గాలపై వారు లోతుగా మంతనాలు జరిపారు.ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది. తదుపరి ఏం జరగనుందనే విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# అల్లాహ్ కోరుకుంటే నెక్స్ట్ 60 జెట్లు కూల్చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఎయిర్ ఫోర్స్ అధికారి కీలక ప్రకటన చేసారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు వ్యతిరేకంగా మే 10 న పాకిస్థాన్ చేపట్టిన ఆపరేషన్ బన్ యాన్ మర్సూస్ లో భారత్ కు చెందిన ఆరు ఫైటర్ జెట్స్ ను కూల్చేశామని, పాకిస్థాన్ ఒక్క జెట్ ను కూడా కోల్పోలేదని కీలక ఆరోపణలు చేశారు. పాకిస్థాన్, భారత్ మధ్య జరిగిన యుద్ధంలో తమ స్కోరు 6-0 అని అన్నారు. అది వార్మ్-అప్ మాత్రమేనని భవిష్యత్తులో అల్లాహ్ కోరుకుంటే ఆ స్కోరును 60-0 కు తీసుకెళ్తామని ప్రగల్భాలు పలికారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆపరేషన్ సింధూర్ కు వ్యతిరేకంగా మే 10 న పాకిస్థాన్ చేపట్టిన ఆపరేషన్ బన్ యాన్ మర్సూస్ లో తాము భారత్ లోని అనేక ఎయిర్ బేస్ లను టార్గెట్ చేశామని అందులో ఉదంపూర్ ఎయిర్ బేస్, పఠాన్ కోట్, అదమ్ పుర్ ఎయిర్ బేస్ లు ఉన్నట్లు పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ చెప్పుకొచ్చింది. జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా లోని పహల్గామ్ లోయలో ఏప్రిల్ 22 న ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటన వెనకున్నట్లు తేలింది. దీంతో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాల పై దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వాటిలో ముజఫరాబాద్ లో ఉన్న సవాయ్ నాలా క్యాంప్, ముజఫరాబాద్ లోని సిద్నా బిలాల్ క్యాంప్, కోట్లీలోని గుల్ పూర్ క్యాంప్, భీంబర్ లోని బర్నాలా క్యాంప్, కోట్లీలోని అబ్బాస్ క్యాంప్, సియాల్ కోట్ లోని సర్జాల్ క్యాంప్, సియాల్ కోట్ లోని మెహమూనా జోయా క్యాంప్, మురిడ్ కే లోని మార్కాజ్ టైబా క్యాంప్, బహావల్ పుర్ లోని మార్కజ్ సుభానల్లా క్యాంప్ ఉన్నాయి. వీటిని భారత్ పూర్తిగా ధ్వంసం చేసింది. అంతేకాక వందలాది మంది ఉగ్రవాదులను ఏరివేసింది. ఈ విషయాన్ని భారత రక్షణశాఖ ఆ సమయంలో అధికారికంగా వెల్లడించింది. ఆ తర్వాత పాకిస్థాన్ ధ్వంసం అయిన ఉగ్ర స్థావరాలను తిరిగి నిర్మించుకుంది.

# జిన్ పింగ్ తో భేటీ కానున్న ట్రంప్

మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ కీలక పరిణామాలు చోటు చేసుకుంటూ వస్తున్నాయి. చైనా, రష్యాలతో దోస్తీని పెంపొందించుకుంది భారత్. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో అడుగుపెట్టారు. ఆ దేశాధ్యక్షుడు జిన్ పింగ్ తో సమావేశం అయ్యారు. ఫలితంగా భారత్-అమెరికా సంబంధాల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల మధ్య డొనాల్డ్ ట్రంప్ త్వరలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీ కోసం ట్రంప్ దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గియాంగులో ఏర్పాటుకానున్న ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఏపిఈసి) సదస్సుకు హాజరు కానున్నారు. ఈ అత్యున్నత సమ్మిట్ సైడ్ లైన్స్ లో భాగంగా జిన్ పింగ్ తో ఆయన సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ట్రంప్ దక్షిణ కొరియా పర్యటనకు సంబంధించిన తేదీలు ఇంకా ఖరారు కాలేదు. ఏపీఈసీ సమ్మిట్ సందర్భంగా ట్రంప్, జిన్ పింగ్ ల మధ్య ద్వైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గల అవశాకాలను వైట్‌హౌస్ పరిశీలిస్తోందని సీఎన్ఎన్ తెలిపింది. కిందటి నెల జిన్ పింగ్ డొనాల్డ్ ట్రంప్ కు ఫోన్ చేశారని, మెలానియాతో కలిసి తమ దేశ పర్యటనకు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆహ్వానించారని పేర్కొంది. దీని పై ట్రంప్ సానుకూలంగా స్పందించినట్లు వివరించింది. దీని పై ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. తాము ఆతిథ్యాన్ని ఇస్తున్న ఏపీఈసీ సమ్మిట్ కు హాజరు కావాలని అటు దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ కూడా ట్రంప్ కు ఆహ్వానం పంపారు. ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్- అమెరికా మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న విభేదాలను రూపుమాపడానికీ ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందనే అంచనాలు ఉన్నాయి. కిమ్ హాజరవుతారా? లేదా అనేది ఇంకా తెలియరావట్లేదు.అవకాశం వస్తే కిమ్‌ను మరోసారి కలవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ ఇంతకుముందు సూచించారు.

# శ్రీవారి ఆలయం బంగారు వాకిలికి తాళం

**బోసిపోయిన తిరుపతి- భక్తుల కోసం ఆ ఏర్పాట్లు**



నేడు చంద్ర గ్రహణం ఏర్పడబోతోంది. ఇది- పౌర్ణమి రోజున రాహుగ్రస్త కాలంలో శతభిష నక్షత్రంలో ఏర్పడనున్న సంపూర్ణ చంద్ర గ్రహణం. 2022 తరువాత ఇలాంటి ఘటన సంభవించబోతోండటం ఇదే తొలిసారి. ఆ రోజు నుంచే పితృపక్షం ఆరంభం కాబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో ఈ గ్రహణం కనువిందు చేయనుంది. రాత్రి 9:57 నిమిషాలకు గ్రహణ కాలం ఆరంభమౌతుంది. 82 నిమిషాల పాటు కొనసాగుతుంది. అత్యంత సుదీర్ఘ గ్రహణ కాలం ఇది. 11 గంటల సమయానికి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. 11:42 నిమిషాలకు చంద్రుడు పరిపూర్ణంగా గ్రహణ ఛాయలోకి వెళ్లిపోతాడు. అర్ధరాత్రి దాటిన తరువాత 12:22 నిమిషాలకు గ్రహణం విడుస్తుంది. వేకువ జామున 1:26 నిమిషాలకు గ్రహణం పూర్తిగా వీడిపోతుంది. ఈ మధ్యాహ్నం 3.30 గంటలకు తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ ద్వారాలను మూసివేశారు. శాస్త్రోక్తంగా శుద్ధి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరంత సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్ లల్లో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం కలిగిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అన్నప్రసాదం కాంప్లెక్స్, వకుళమాత, పీఏసీ- 2, వైకుంఠం వంటశాలలు మూసి వేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కోసం 50,000 పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసింది. అన్నప్రసాద వితరణ సోమవారం ఉదయం 8 గంటల నుండి పునః ప్రారంభమౌతుంది. తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆలయాన్ని ఈ మధ్యాహ్నం 2:15 నిమిషాల నుండి మూసివేశారు. సోమవారం తెల్లవారు జాము 4 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి, పుణ్యవచనం చేస్తారు. ఉదయం 8 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. గోవిందరాజ స్వామి ఆలయంలో ఈ మధ్యాహ్నం 1.30 నుండి 3 గంటల వరకు శుద్ధి, పూలంగి సేవ, శాత్తుమొర తదితర సేవలను ఏకాంతంగా నిర్వహించారు. 3:30 గంటలకు ఆలయాన్ని మూసివేశారు. సోమవారం తెల్లవారు జామున 4.30 నుండి పలు సేవల అనంతరం ఉదయం 9.30 గంటలకు సర్వదర్శనానికి భక్తులను అనుమతిస్తారు. శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఈ మధ్యాహ్నం 1.30 గంటల నుండి 3.00 గంటల వరకు కైంకర్యాలను ఏకాంతంగా నిర్వహించారు. 3.30 గంటలకు ఆలయాన్ని మూసివేశారు. సోమవారం తెల్లవారు జామున 4.45 నిమిషాలకు తెరుస్తారు. తదుపరి ఏకాంత సేవల తర్వాత ఉదయం 8.30 గంటలకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. కపిలతీర్థం కపిలేశ్వర స్వామి ఆలయంలో మద్యాహ్నం 1.30 గంటలకు ఆలయాన్ని మూసివేశారు. సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు ఆలయాన్ని తెరుస్తారు. ఆలయశుద్ధి, సుప్రభాతం, అభిషేకం, అర్చన సేవల తదుపరి ఉదయం 7 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు.

# క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్ రెడీ

మొదటి పేజీ తరువాయి

పద్ధతులు ఉన్నప్పటికీ, చాలా వరకు శస్త్రచికిత్సలు, కీమోథెరపీ, రేడియేషన్ వంటి కఠినమైన చికిత్సలతోనే కొనసాగుతున్నాయి. ఇవి రోగులకు శారీరకంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. కానీ రష్యా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ కొత్త వ్యాక్సిన్ భవిష్యత్తులో పరిస్థితిని పూర్తిగా మార్చేస్తుందనే నమ్మకం ఏర్పడుతోంది. దీనిని జన్యువుల ఆధారంగా ప్రత్యేకంగా తయారు చేస్తారు. గతంలో స్పుత్నిక్ వి కొవిడ్ వ్యాక్సిన్‌ను రూపొందించి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన మాస్కో లోని ప్రముఖ గామాలెయా సెంటర్‌యే ఈ 'ఎంటెరోమిక్స్' వ్యాక్సిన్ ను కూడా అభివృద్ధి చేసింది. ఇది ఒక రకమైన ఎంఆర్ఎన్ఏ ఆధారిత చికిత్సా పద్ధతి. ఈ వ్యాక్సిన్ ను ఒక్కో రోగికి వారి కణితి కణాల జన్యువుల ఆధారంగా ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఇది ఒక విప్లవాత్మకమైన ప్రక్రియ కాగా దీని ద్వారా వ్యాక్సిన్ నేరుగా క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తుంది. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్ లోకి ప్రవేశించింది. ఈ ట్రయల్స్ విజయవంతం అయితే ఇది క్యాన్సర్ చికిత్సా రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# గన్నవరంలో యూరియా కొరత లేదు యార్లగడ్డ

గన్నవరం నియోజకవర్గంలో ఎరువుల కొరత ఉందంటూ మీడియాలో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని నియోజకవర్గంలో ఎరువులు కొరత లేదని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని పురుషోత్తపట్నం గ్రామంలో యూరియా కోసం రైతులు పిఏసిఎస్ వద్ద ఎదురుచూస్తున్నారంటూ ఓ ఛానల్ లో ట్రోలింగ్ రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే జిల్లా పర్యటనకు సిద్ధమైన కలెక్టర్ ఎమ్మెల్యే సూచనల మేరకు గన్నవరం నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో పర్యటించి ఎరువుల వినియోగం, సరఫరా పై రైతుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని అధికారులతో మాట్లాడారు. రైతుల అవసరాలు మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎరువుల సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎరువులు కోసం రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. రైతులు తమ అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేయాలని ఎక్కువగా కొనుగోలు చేసే స్టాక్ పెట్టడం వల్ల మిగిలిన రైతులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఎరువులు వస్తున్నాయని ఎరువులు కొరత ఉండదని ఈ విషయాన్ని రైతులు గమనించాలని యార్లగడ్డ చెప్పారు.

# అవసరమైతే ప్రభుత్వంపై పోరాటం చేస్తా

- మొదటి పేజి తరువాయి

కోసం పోరాడుతాను... మంత్రి పదవి కోసం ఎదురుచూస్తా" - రాజగోపాల్ రెడ్డియాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.
"మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే నేను ఊరుకోను. అవసరమైతే ప్రభుత్వంపై పోరాటానికి కూడా సిద్ధం. ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల సమస్య పరిష్కారానికి ఒత్తిడి తెస్తాను. పార్టీలో చేరినప్పుడు నాకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యమైనా పర్వాలేదు, నేను వేచి చూస్తాను," అని ఆయన అన్నారు.ఇదివరకే రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడు, అదే పదవి కోసం ఎంత కాలమైనా ఎదురు చూస్తానని చెప్పడం, మరోవైపు మునుగోడు ప్రజల కోసం పోరాటానికి సిద్ధమని ప్రకటించడం రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.పార్టీలో కీలక పాత్ర పోషించాలనే కోరికను దాచుకోకుండా బయటపెట్టిన ఆయన, ప్రజల కోసం త్యాగం చేస్తాననే ధోరణితో ఒక రకమైన వ్యూహాత్మక శైలిని అనుసరిస్తున్నారని కొందరు అంటున్నారు. ఇది కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆలోచనలో పడేసే విధంగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మోడీ సర్కార్ పై సమరం ,దొండపాటి



కొణిజర్ల సెప్టెంబర్ 07 (సీ కే న్యూస్)
వ్యవసాయ పంటలకు యూరియా సంపూర్ణంగా, రైతులకు,అందించే వరకు కేంద్రంలో ఉన్న,బిజెపి నరేంద్ర మోడీ సర్కారుపై, రైతులు,సమరశీల పోరాటాలకు సమయుత్వం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యులు మునగ కోటేశ్వరరావు లు పిలుపునిచ్చారు ఆదివారం అమ్మపాలెం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నంలోనే వ్యవసాయ సంస్కరణ చట్టాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని వారు ఆరోపించారు ఈ చట్టాలు పూర్తి స్థాయిలో అమలు జరిగితే రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ఐక్యంగా తమ సమస్యల,పరిష్కారం కోసం ఉద్యమించాలని వారు తెలిపారు ఈ నెల 10 న ఖమ్మంలో జరిగే రైతు సదస్సు కు రైతులుపెద్ద ఎత్తున తరలి కదిలి రావాలని వారు కోరారు సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ,దేరంగుల లక్ష్మయ్య, సీనియర్ నాయకులు వెంపటి పరుశు రాములు ,నరసింహారావు,కోసూరి లాలయ్య ,కోళ్లూరి,పరుశురాములు, కోసూరి నాగేశ్వరావు ,వెంపటి శ్రీనివాసరావు లక్ష్మి నరసయ్య,అలియా లాలు, బుక్య రామారావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగాకే వసంత



సెప్టెంబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట
చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలకు చెందిన కె.వసంత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సన్మానం పొందారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన “వసంత” టీచర్ గారికి అవార్డు రావడం సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియు వడియారం గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగన్నాధపురం లో గోడ గడియారాలు పంపిణీ



సీ కే న్యూస్. చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ ప్రణాళిక మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క బొమ్మతో ముద్రించిన గోడ గడియారాలను పంపిణీ చేయడం జరిగినది..
ఈరోజు చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి అందజేస్తూ.. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించటం జరిగినది....
ఈ సందర్భంగా గోడ గడియారాలు అందుకున్న వారు బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు..
ఈ కార్యక్రమానికి. మండల నాయకులు బందెల నాగార్జున. గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు. తోటకూరి హరీష్. తన్నీరు పుల్లయ్య. మండేపూడి కిషన్ రావు. తోటకూర నరసింహారావు. సింగు కిషోర్. ముల్లంగి మురళి. గుడిపూడి నరసింహారావు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ. గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రమాల ప్రసాద్. మైనార్టీ సెల్ అధ్యక్షులు %ంౕ% సైదా. %=ఎజూ% అమర్నాథ్. కొత్తపల్లి రామకోటి. తదితరులు పాల్గొన్నారు...

## అధ్యయనం -ప్రాధాన్యత సబ్జెక్టు బోధించిన డివిజన్ నాయకులు

● పాపినేని రామ నర్సయ్య



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:ఈరోజు ఉదయం చింతకాని మండల స్టడీ సర్కిల్ చింతకాని సిపిఎం కార్యాలయం లొజరిగింది, అధ్యయనం- ప్రాధాన్యత. సబ్జెక్టు డివిజన్ నాయకులు పాపినేని రామనరసయ్య బోదించారు. స్టడీ సర్కిల్ కి వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు, వత్సవాయి జానకి రాములు, సిపిఎం మండల కార్యదర్శి, రాచబంటి రాము, రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు,గడ్డం కోటేశ్వరరావు,మడుపల్లి కిరణ్ బాబు, దేశబోయిన ఉపేందర్, లింగం ప్రభాకర్, మంగు ప్రసాద్,కాంపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం బీఈడీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ బి. రాహుల్.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 07, బీఈడీ కళాశాల లో చదువుతున్న విద్యార్థినిలకు సమయాను కూలంగా మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించి వారి విద్యకు భంగం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బిఈడి కళాశాల విద్యార్థినిలకు తెలిపారు.
ఆదివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలకు తయారు చేస్తున్న వంటకాలను, చికెన్, కూరగాయలు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం అందిస్తున్నది లేనిది మరియు కళాశాలలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిలకు వండిన ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, విద్యార్థినిలకు వండిన భోజనం సరిగా లేకపోవడంతో మరియు మెనూ ప్రకారం ఆదివారం తప్పని సరిగా చికెన్ ఉండవలసి ఉండగా చికెన్ సరఫరా లేటుగ అవడంతో చికెన్ సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను మందలించి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నడపబడుతున్న అన్ని ఇన్స్టిట్యూషన్లలో సమయాను కూలంగా నాణ్యతగా ఉండే చికెన్ సరఫరా చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్లు చికెన్ సరఫరా నాణ్యతగా ఉన్నది లేనిది ఏ టి డి ఓ మానిటరింగ్ చేయాలని, అలాగే వంట చేసే సిబ్బంది వంట విషయంలో అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున వెంటనే సిబ్బందిని మార్చివేసి, కొత్తవారిని నియమించాలని ఏ టి డి ఓ కి సూచించారు. వర్షాకాలంలో డార్మెటరీ, డైనింగ్ హాల్ మరియు తరగతి గదులు, టాయిలెట్స్, బాత్రూమ్స్ ఉరుస్తున్నాయని విద్యార్థినిలు పిఓ దృష్టి కి తీసుకురాగా సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు చేయించాలని ఏఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. విద్యార్థినిలు మీ యొక్క విద్యకు భంగం కలగకుండా చదువుకోవాలని మీకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి వో అశోక్ కుమార్, టి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ (07) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి
%ూ=ుఖూ% రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం నారాయణఖేడ్లోని మా ఫంక్షన్ హాల్ లొ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్యఅతిథి హాజరయ్యారు. స్థానిక బసవేశ్వర చౌక నుంచి మా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సాంప్రదాయ బద్దంగా వస్త్రాలు అందించి, జ్ఞాపకంగా మెమెంటో అందజేశారు. నారాయణఖేడ్ లోని బీబీపేట్ లో పుట్టిన తను రాష్ట్ర స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ఉపాధ్యాయులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు %జుూ% విధానం రద్దు చేయాలని వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్లో జరిగిన %ూ=ుఖ% రాష్ట్ర అధ్యక్షుడి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పెండింగ్ డిఏ లను చెల్లిస్తామని మేనిఫెస్టో లో చేర్చారు కాని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. పెండింగ్ లో డిఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ బెనిఫిట్స్ అన్ని అమలు చేయాలన్నారు.
ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు నిరంతరం గుర్తుంటాయని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. %ూ=ుఖ ూ% రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ఖేడ్ మారుమూల ప్రాంతంలో పుట్టి రాష్ట్ర స్థాయికి చేరుకోవడం అభినందనీయం అన్నారు. విరమణ ఉద్యోగానికే కాని చేసిన సేవలకు కాదని చెప్పారు. ఎంతోమందిని ప్రయోజకులను చేసేది ఉపాధ్యాయ వృత్తేనని తెలిపారు.

## చేగుంట వెలుగు-8,9తేదీలలో చేగుంటలోని గిరిజన గురుకుల క్రీడా పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశాలకు ఎంపిక పరీక్షలు




గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్

సెప్టెంబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంటలోని బాలికల గిరిజన గురుకుల క్రీడా పాఠశాలలో 5 వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 8, 9 న ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నామని గిరిజన గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన బాలికలు 2025-26 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి బోనాఫైడ్, కుల ధృవీకరణ పత్రం తీసుకుని ఉదయం 10.00 గంటల్లోపు చేగుంటలోని గురుకుల పాఠశాలకు హాజరు కావాలని కోరారు. రిజర్వేషన్ ఆధారంగా 40 సీట్లకు ఎంపిక ఉంటుందని వివరించారు. బ్యాటరీ టెస్ట్ ద్వారా విద్యార్థినుల ఎంపిక పరీక్షలు ఉంటాయన్నారు.బ్యాటరీ టెస్ట్ లో (1),హైట్,(2),వెయిట్,(3),200 మీటర్స్ రన్నింగ్,(4)80 మీటర్స్ రన్నింగ్,(5),మెడిసన్బాల్ త్రో,(6),స్టాండింగ్ బ్రాడ్జంప్,(7),షటిల్ రన్ 6ఔ10, (8)ఫ్లెక్సీబుల్ టెస్ట్,(8/9)30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ పోటీలు ఉంటాయని, ఈ ఎంపిక ప్రక్రియ పరీక్షలు సాయంత్రం 4.30 గంటలకు ముగిస్తామని రీజినల్ కోఆర్డినేటర్ గంగారాం నాయక్ తెలిపారు.

## రగ్బీ క్రీడాకారిణికి ఘన సత్కారం

పలమనేరు, సెప్టెంబర్ 7, సి.కే న్యూస్: పలమనేరు టౌన్ కు చెందిన అక్షయ, రగ్బీ ఆటలో,ఇటీవల, ఏషియన్ రగ్బీ ఛాంపియన్షిప్ 2025 లో కాంస్య పతకం సాధించిన విషయం అందరికీ తెలిసిందే.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, పలమనేర్ కు చెందిన, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధుమోహన్రావు ఆ అమ్మాయిని సత్కరించడం జరిగింది. క్రీడాకారిణికి శాలువా,మెమెంటో,మెడల్ ఇచ్చి,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి సాధించి పెట్టాలని ఆకాంక్షించారు.

అమ్మాయి మాట్లాడుతూ. ...

ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ఇమ్మానుయేల్ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో, ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు గవర్నమెంట్ గర్ల్స్ మోడల్ హైయర్ సెకండరీ స్కూల్ చెన్నైలోని ఆవడి లో చదివానని , ప్రస్తుతం మద్రాస్ క్రిస్టియన్ కాలేజ్ బీఎస్సీ చదువుతున్నానని తెలియజేశారు.

నా ఏడవ తరగతిలో రగ్బీ ఆడడం మొదలు పెట్టానని (2018), తమిళనాడు ఫుట్బాల్ అసోసియేషన్ ద్వారా మరియు నా కోకో కోచ్ నరేష్, బాబు గారిని మరియు వారి సహకారాన్ని మర్చిపోలేని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇప్పటివరకు నాలుగు జిల్లా స్థాయి మరియు నాలుగు జాతీయ స్థాయి టోర్నమెంటులో పార్టిసిపేట్ చేసి, రెండు అంతర్జాతీయ స్థాయి టోర్నమెంటులో రెండుసార్లు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.

అండర్ 18,రగ్బీ 2023 తైవాన్ లో నిర్వహించిన ఛాంపియన్షిప్ లో సిల్వర్ మెడల్ సాధించానని, అండర్ 20 ఏషియన్ ఛాంపియన్షిప్ 2025 లో ఇండియాలో జరిగిన రగ్బీ పోటీలలో కాంస్య పతకం సాధించానని తెలియజేశారు.

నా ప్రతిభను గుర్తించి, సన్మానించిన మధు అన్న గారికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మధు మోహన్రావు, క్రీడాకారిణి అక్షయ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జమ్ముల జితేందర్ రెడ్డి



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య:చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో 10న జరిగే సంయుక్త కిసాన్ మోర్చ (%ాఖవీ%) సదస్సులో ఈ గ్రాము నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు కొండపర్తి గోవిందరరావు ఏపూరి రవీందరబాబు పావులూరి మల్లికార్జునరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మండల నాయకులు పదిలం వెంకటనరసయ్య గ్రామ నాయకులు కోటయ్య చిన్నవెంకటి గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, షేక్ మీరా సాహెబ్. 60000. కొమ్మిని వీరలక్ష్మి,33000. గండు సౌజన్య,32000.... జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్.... ఈ చెక్కులని వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి శ్రీను. నాగులువంచ సహకార సంఘం వైస్ చైర్మన్ పాలకుర్తి వెంకటేశ్వర్లు మత్స్యశాఖ అధ్యక్షులు మాస బోయిన రామారావు సామినేని శ్రీనివాసరావు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆవులూరి బక్కిరెడ్డి మొదటి వర్ధంతి సభలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా నాయకులు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య
చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామంలో సీపీఐ పార్టీ మండల సినియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి మొదటి వర్ధంతి సభలో పాల్గోని మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ.

- వేడుకలకు తోటి వారికి సాయం చేద్దాం.
- విజ్జిగిరి రాజా కిరణ్, జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 07,

పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర శుభకార్యాలకు ఉన్నదాంట్లో మన పక్క వారికి కొంత సాయం చేద్దాం అని జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్ అన్నారు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా కడలి సూరమ్మ, నకిరికంటి కుమారి, అడపా మల్లిక అనే నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరి కి 25 కేజీలు చొప్పున మొత్తం 3 బ్యాగులు (75 కేజీలు) ముగ్గరికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేసే సాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ఉన్నదంట్లో చేయడం ముఖ్యం అని, మనం చేసే సాయం చిన్నది ఆయన – ఆపదలో ఉన్నవారికి పెద్ద సాయం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మోహన్ టైలర్స్, రవి కుమార్, పాంచజన్య శ్రీను, ఎం ఎం దినేష్, కొప్పుల రాజా, గోపి గ్రాఫిక్స్ గోపి, చారి స్టిక్కరింగ్ రవి, వినయ్ కుమార్, సాయి, జీవన్, పవన్, శశి, ప్రకాశ్, గగన్ తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినం వేడుకలకు హాజరైన ఆత్మీయులు,,,,



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు (ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులైన మాజీ ఎంపీటీసీ సభ్యులు, జమ్ముల కృష్ణారెడ్డి కుమారుడు క్రాంతి కుమార్ రెడ్డి, కోడలు సృజనా గార్ల పుత్రిక అయిన కృష్ణారెడ్డి గారి ముద్దుల మనవరాలు క్రీవా రెడ్డి జన్మదిన వేడుకలు మోత్కూర్ లోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి జన్మదిన వేడుకలకు నాటి వామపక్ష ఉద్యమ ఆత్మీయులైన, ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఎలిమినేటి ఇంద్రారెడ్డి, కొలుపుల హరినాథ్, నోముల నర్సిరెడ్డి, పీసరి లింగారెడ్డి, ఎలిమినేటి జహంగీర్, ఎలిమినేటి నగేష్, పొన్న గాని జహంగీర్ గౌడ్, రంగా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, చిన్నారి క్రీవా రెడ్డిని ఆశీర్వదించారు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు గా, చౌడం మంజులత కు




సెప్టెంబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట:

చేగుంట లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా (బతుకురి)

చౌడం మంజులత కు, శాలువతో ఘన సన్మానం చేయడం జరిగింది,

లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320 డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో సన్మాన సభ కార్యక్రమం జరిగినది 320 డి దిల్ సే గురువందన్ ఈ కార్యక్రమంలో భాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట మండలం నుండి నామినేట్ అయిన బతుకురి సిహెచ్ మంజులత టీచర్ కు రాష్ట ఉత్తమ ఉపాధ్యాయురాలు బహుమతి ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గాను లైన్స్ క్లబ్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలకు అవసరమగు వస్తువులు సమకూర్చి సేవా దృక్పథం ఉన్నటువంటి బత్కూరి చౌడం మంజులత నామినేట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో చీఫ్ గెస్ట్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు , స్పెషల్ గెస్ట్ ఐఏఎస్ డాక్టర్ లక్ష్మీనారాయణ, క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమానికి చేగుంట లయన్స్ క్లబ్ సభ్యులు శంభుని శ్రీనివాస్ , కొండ్రు నాగేశ్వర్, సిహెచ్ నర్సింలు, దాసోజు వీరబ్రహ్మం, తుమ్మ శ్రీనివాస్, బుర్కా నాగరాజు ,ఒంటరి రామిరెడ్డి , రజనకు రామచంద్రం, భోగ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా గురు పూజోత్సవం చేయండి



పలమనేరు సెప్టెంబర్ 9 సీకే న్యూస్

తిరుపతిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ "గాండ్ల కార్పొరేషన్" పై రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి

తిరుపతి : గురువులను స్మరించుకోవడం, ఉత్తమ గురువులను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని, ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమాలు నిర్వహించాలని ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం.. 2025లో భాగంగా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం- తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ నందు గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. తిరుపతి జిల్లా అధ్యక్షులు కందాటి రామిశెట్టి

సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ

విశిష్ట అతిథిగా, తిరుపతిలోని

శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ సరోజమ్మ, డిఎస్పి (తిరుపతి) వి.శ్రీనివాసులు,

రెడ్డి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 13 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి

రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ, మన గాండ్ల కులంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండడం చాలా గర్వకారణమన్నారు. అలాగే, గాండ్ల కులస్తులకు కార్పొరేషన్ రావడంలో చాలా ఆలస్యం జరుగుతున్నదని, దీంతో యువత చాలా నష్టపోతున్నారని అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వము గాండ్ల కులస్తుల కోసం కార్పొరేషన్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నామని, త్వరగా కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, డి భాస్కర్, (కోశాధికారి, తిరుపతి),

టి.చంద్రశేఖర్ (వర్కింగ్ ప్రెసిడెంట్, తిరుపతి) రాష్ట్ర నాయకులు గిరి శ్రీనివాస్,

ఆర్కాట్ హేమాద్రి, మురళి,

పూజారి, సుధాకర్ బాబు తదితరులు తమ సందేశాలు ఇచ్చారు. గాండ్ల తెలికుల అభివృద్ధి సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తూ, గాండ్ల కార్పొరేషన్ కోసం, అలాగే తిరుపతిలో ఏజిటియుపిఎస్ఎస్ భవనం ఏర్పాటుకు అందరి సహాయ సహకారాలతో కార్యరూపంలోకి తీసుకొద్దామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గాండ్ల కుల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్



పెబ్బేరు సెప్టెంబర్07 (సి కే న్యూస్)శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్,గుడిసె మహేష్ యాదవ్,పెద్ద కథలయ్య యాదవ్,చింతల రామకృష్ణ యాదవ్,జుర్రు వెంకటేష్ యాదవ్,బత్తుల బుచ్చన్న యాదవ్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్,కోశాధికారిగా మేకల ఎల్ల స్వామి,సహాయ కార్యదర్శులుగా తొండ సురేష్,మేకల వెంకటస్వామి యాదవ్,తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్,ప్రచార కార్యదర్శిగా తొండ రమేష్ యాదవ్,కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్,అరికి చౌడయ్య యాదవ్,చింతల సురేష్ యాదవ్,అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్,తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్,కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భగవంతు యాదవ్

మాట్లాడుతూ... సంఘ అభివృద్ధి, ఐక్యతలకు తమవంతుగా పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.మండల స్థాయిలో యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## బేస్మెంట్ లెవెల కు పూర్తయిన ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి జ పిచ్చయ్య:చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో ఈరోజు %బాజ% కాలనీలో మాజీ సర్పంచ్ డోకుపర్తి సత్యం బజార్ లో రోడ్డు మీద వస్తున్న డ్రైనేజీ వాటర్ ని సమస్యలు పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పరిష్కరించారుఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు,,, తదుపరి బేస్మెట్ లెవెల్ వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించినారు...... ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డోకుపర్తి గోపి మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు కాశీమాల సంజీవ రావు, కాశీమాల అశోక్, మోచర్ల హరీష్ బాబు, అమర్లపూడి రాజశేఖర్,జెట్టిశ్రీను గుండ్ల యాకోబు, గుండ్ల నాగేశ్వరావు,మోచర్ల శీలవరాజు, గాజుల కర్ణాకర్, డోకుపర్తి రామారావు, కాశీమాల గణపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు మోచర్ల మాణిక్యమ్మ, అమడాల రమాదేవి కొండలు, తదితరులు పాల్గొన్నారు





## వలిగొండ మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీ దగ్గర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందుచేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 7. విరాళాధాత వాకిటి అనంతరెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీ దగ్గర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళం డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేసినారు ఈ కార్యక్రమంలో మైసొల్ల ప్రవీణ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరూరు గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళాలం అందజేత.

విరాళాధాత డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 7.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో గ్రామం పంచాయతీ వద్ద శ్రీ గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు పాకిటి అనంతరెడ్డి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందజేయడం జరిగింది.

యూత్ సభ్యులు కలసి శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అప్పిరెడ్డిపల్లిలో యూత్ సభ్యులకు 5000 వేల రూపాయలు విరాళం అందజేత.

విరాళాధాత వాకిటి అనంతరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 7.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

గణేష్ఉత్సవ కమిటీ సభ్యులకు ఐదు వేల రూపాయలు విరాళం అందజేసినారు. గణేష్ యూత్ సభ్యులు కలసి వాకిటి అనంతరెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 07, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయంలోని శ్రీ సరస్వతి, శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచామృతములతో అభిషేకము నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, రామిరెడ్డి, సందుపట్ల రమ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ సెవెన్ సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి

**స్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలి: నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్‌లి .**



(సీ కే న్యూస్) నారాయణఖేడ్‌లోని ముస్లిం స్మశాన వాటికను ఆదివారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పరిశీలించారు. ఇ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, ముస్లిం స్మశాన వాటికలో చెట్లు కట్ చేసి సమాధులపై పడేయడం వలన సమాధులు నష్టపోయాయని, సమాధి ప్రాంతానికి వెళ్లడానికి కూడా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, మునిసిపాలిటీ కమిషనర్ మరియు సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కట్ చేసిన చెట్లను తక్షణమే తీసివేసి పచ్చి ముక్కలను తొలగించి, స్మశాన వాటికను శుభ్రం చేయాలని మోహీద్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో స్థానికులు అహ్మద్, కుదుస్, మంసూర్, ఇమ్రాన్ తదితరులు కూడా ఉన్నారు.

# నిరుపయోగంగా వాటర్ ప్లాంట్.. ఉపయోగంలోకి వచ్చేది ఎప్పుడో...?


- రెండు నెలలు గడుస్తున్నా నేటికీ మరమ్మతులు లేని వాటర్ ప్లాంట్...
- తాగునీటి సమస్యల పై కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు...




పెబ్బేరు సెప్టెంబర్ 07 (సి కే న్యూస్)మున్సిపాలిటీలోని 9వ వార్డులోని గాంధీ బొమ్మ దగ్గర ఉన్న వాటర్ ప్లాంట్ చెడిపోయి రెండు నెలలు గడుస్తున్నా ఇట్టి సమస్య పై సంబంధిత సిబ్బంది, అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ నేటికి మరమ్మతులు చేయించక పోవడంతో కాలనీ వాసులకు తాగునీటి సమస్య కష్ట మైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలు ఎక్కడ ఉన్న మున్సిపల్ అధికారులు, సంబంధిత సిబ్బంది అట్టి సమస్య పై తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసినప్పటికీ అటువంటి సమస్యలు తమకు పట్టనట్లు వ్యవహరించడం ఏమిటని,ఇదేమైనా వేసవి కాలమా అంటూ స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించకుండా ఇంకా ఎన్ని రోజులు ఇలా నిరుపయోగంగా ఉంచుతూ ప్రజలకు ఇబ్బంది పెడతారని, ఇట్టి విషయం పై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టి తక్షణమే సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు గా, చౌడం మంజులత








సెప్టెంబర్ 07 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా (బతుకురి) చౌడం మంజులత కు, శాలువతో ఘన సన్మానం చేయడం జరిగింది, లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320 డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో సన్మాన సభ కార్యక్రమం జరిగినది 320 డి దిల్ సే గురువందన్ ఈ కార్యక్రమంలో భాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట మండలం నుండి నామినేట్ అయిన బతుకురి సిహెచ్ మంజులత టీచర్ కు రాష్ట ఉత్తమ ఉపాధ్యాయురాలు బహుమతి ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గాను లైన్స్ క్లబ్ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలకు అవసరమగు వస్తువులు సమకూర్చి సేవా దృక్పథం ఉన్నటువంటి బత్కూరి చౌడం మంజులత నామినేట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో చీఫ్ గెస్ట్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు , స్పెషల్ గెస్ట్ ఐఏఎస్ డాక్టర్ లక్ష్మీనారాయణ, క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి చేగుంట లయన్స్ క్లబ్ సభ్యులు శంభుని శ్రీనివాస్ , కొండ్రు నాగేశ్వర్, సిహెచ్ నర్సింలు, దాసోజు వీరబ్రహ్మం, తుమ్మ శ్రీనివాస్, బుర్కా నాగరాజు ,ఒంటరి రామిరెడ్డి , రజనకు రామచంద్రం, భోగ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# భూసరిహద్దుల వివాదంపై రైతుల ఫిర్యాదు.

సీ కె న్యూస్,తిరుమలాయపాలెం. తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ రైతులు పుల్లబూడు రాధ, విజయ భూపాల్ తమ పొలాలకు సంబంధించిన భూమి సరిహద్దుల వివాదంపై తహసీల్దార్‌కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారి వాదన ప్రకారం, సర్వే నంబర్లు 75/1, 75/2, 75/3, 181లో తమకు వారసత్వంగా వచ్చిన భూములు ఉన్నప్పటికీ, సరిహద్దులు సరైన విధంగా గుర్తించకపోవడంతో పొరుగువారు అక్రమంగా సాగు చేస్తున్నారని దీనిపై తహసీల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న తాము పంట పొలాల్లో పని చేస్తుండగా పొరుగువారు అడ్డుకుని గొడవకు దిగారని, తహసీల్దార్ వెంటనే సరిహద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని.
ఈ సంఘటనతో రైతులు ఆందోళనకు గురవుతుండగా, సరిహద్దుల సమస్యను పరిష్కరించకపోతే మరింత పెద్ద గొడవలు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# ఎమ్మిగనూరు లో సెప్టెంబర్ 13న దళితుల సమ్మేళన సభ.



సి కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07, ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణం నకు రూ.2 కోట్లు నిధులు మంజూరు, ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్ 153/2012 ఆమోదం మేరకు భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని నెల కొల్పాలన్న డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సెప్టెంబర్ 13న ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపము నందు దళితుల సమ్మేళన సభ ను వందలాది మందితో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు తెలిపారు. వారు ఆదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం దళిత, గిరిజనులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశం లో అణ గారిన వర్గాలకు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటి వాళ్ళు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జి. ఆనంద్ చైతన్య మాదిగ,గంజహళ్లి మహదేవ్ మాదిగ, దళిత రచయితల సంఘం(ద.ర.సం) వ్యవస్థాపకులు ఆరెకంటి భాస్కర్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు రుద్రాక్షల బజారి, సంకుల మహాలింగప్ప, రుద్రాక్షల దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ తాలూకా మాల మహానాడు అధ్యక్షులు కె.యం.ఉసేనప్ప, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, రోజా ఆర్ట్స్ ఉసేని, టీచర్ ఎరుకల కృష్ణ, ఎల్ఐసి ఏ.వో. పరిగెల భాస్కర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు గోనెగండ్ల కరుణాకర్, సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల మెకానిక్ రాజు, కోటేకల్ చిన్నప్ప, సోగనూరు రాముడు, వెంకటాపురం గుంటెప్ప, కమిటి సభ్యులు ముగతి సోమన్న, నరసన్న, దేవపాల్, చిలకల డోణ డా నియల్, పొణకలదిన్నె లక్ష్మన్న, గుడికల్ మాల ఆనంద్, బూదూరు ప్రకాశం, తిమ్మం దొడ్డి మాదన్న తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ (07) సి కె న్యూస్ జిల్లా సంగారెడ్డి.
ఈరోజు ప్రాథమిక పాఠశాల నాగూర్ కె లో సోషల్ వెల్ఫేర్ అండ్ ఇంపాక్ట్ సొసైటీ (%వాెఔ×వా%) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా బూట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో %వాెఔ×వా% ఫౌండేషన్ డైరెక్టర్ బండ ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా బూట్లు ఇవ్వడం సంతోషంగా ఉందని విద్యార్థులు బాగా చదవలని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్విస్ ఫౌండేషన్ స్థాపకులు శ్రీ సౌబిన్ గారికి ప్రత్యేకంగా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మహానంద, గుండప్ప గారు , పంచాయతి




కార్యదర్శి మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# యూరియా కోసం క్యూ లో నిలబడిన రైతులను ..

- బఫే భోజనంతో పోల్చిన వ్యవసాయ శాఖ మంత్రి వ్యాఖ్యలు అమానుషం.
- రైతు వ్యవసాయ ను బంద్ చేస్తే మనకు అన్నం దొరకదు..
- నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుక.

ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ సెప్టెంబర్ 07, యూరియా కోసం క్యూ లో నిలబడిన రైతులను బఫే భోజనంతో పోల్చిన
వ్యవసాయ శాఖ మంత్రి వ్యాఖ్యలు అమానుషమని కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుక పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసం క్యూ లో నిలబడిన రైతులను
బఫే భోజనం కోసం నిల్చున్నట్లుగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి ఎద్దేవా చేస్తూ చేసిన వ్యాఖ్యలు అమానుషమని బుట్టా రేణుక ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం దండగ అని తక్కువ చేసిన చంద్రబాబు పాలనలోనే రైతు ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. అందుకే అన్నదాత పోరుకు మద్దతుగా సెప్టెంబర్ 9, 2025 %-% ఉదయం 10 గంటలకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమం నకు రైతులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ పెద్దఎత్తున పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఒక్కసారి రైతన్న తన వ్యవసాయం ను బంద్ చేసి వేరే పని చూసుకుంటే మనం ఏమి తిని బతకాలో ఒకసారి వ్యవసాయ మంత్రి గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. మాట వరసకే రైతే రాజు అంటారని ఏ పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. అన్నదాత సుఖీభవ అన్నారు ఎక్కడ ఆమలౌతుందని ప్రశ్నించారు. అందుకే అన్నదాత పోరుకు అండగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమం నకు రైతులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ పెద్దఎత్తున పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# చిలుకూరు విజయ్ కుమార్ శెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన.

- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక,
- పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ.



సి కె న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07, ఎమ్మిగనూరు పట్టణంలోని షరాఫ్ బజార్ లో నివాసం ఉంటున్న చిలుకూరు విజయ్ కుమార్ శెట్టి ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషాద వార్త తెలిసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ ఆదివారం పట్టణంలోని వారి స్వగృహంలో నందు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, వార్డ్ ఇంచార్జ్ షాబుద్దీన్,చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకే శివప్రసాద్, పట్టణ బీ.సీ.అధ్యక్షులు వెంకటాపురం బజారి,జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ఉపాధ్యక్షులు బజార్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్,పట్టణ యూత్ అధ్యక్షులు రాజు వార్డ్ ఇన్చార్జులు, సోమేశ్,చంద్రశేఖర్, సయ్యద్ ఫయాజ్, నాయకులు చేనేత మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ మధుబాబు, ఇబ్రహీం, సయ్యద్ చాంద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు, హిందీ ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టాలి..

- ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని ప్రకటించాలి.
- కరే కృష్ణ రాష్ట ఉపాధ్యక్షులు డిమాండ్ .




సి కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07, రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తెలుగు హిందీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ, జిల్లా అధ్యక్షులు వెంకటరాముడు డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో కరె కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాల నుంచి నిలిచిన తెలుగు హిందీ స్కూల్ అసిస్టెంట్స్ పదోన్నతులకు సంబంధించిన కేసుపై తగిన చర్యలు తీసుకుని పదోన్నతులు కల్పించాలని, అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలని, 12వ పిఆర్సి కమిషన్ను నియమించి ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న మూడు విడతల కరవు భత్యాన్ని మంజూరు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సి 25 వేల కోట్ల రూపాయల పి ఆర్ సి, డి ఏ, %జూ ం, ఘా+ూ×, ్రాఖీ% బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గోట్ల చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి పాటిల్ ఈశ్వర్ రెడ్డి మండల బాధ్యులు చిన్న వీరేష్ రంగస్వామి పాల్గొన్నారు

# సమృద్ధిగా యూరియా నిల్వలు..

- రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు...
- ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ ఎ డి ఎ.ఎస్ ఎం డి ఖాద్రి.

**సి కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07,** సమృద్ధిగా యూరియా నిల్వలు వచ్చాయని,యూరియా కోసం రైతులు ఎవరు కూడ ఆందోళన చెందవద్దని ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ ఎ డి ఎ.ఎస్ ఎం డి ఖాద్రి రైతులకు పత్రిక ప్రకటన ద్వారా సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్ లోని ఎమ్మిగనూరు మండలానికి దాదాపు 247.5 మెట్లు టన్నుల యూరియా రావడం జరిగిందని, అందులో త్రివేణి అగ్రో ఎంటర్ప్రైజెస్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు, శ్రీ వెంకట రాజరాజేశ్వరి ఫర్టిలైజర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు, మారుతి ఫర్టిలైజర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు, మౌనిక ట్రేడర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు,శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు,శివశంకర ఫర్టిలైజర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నులు ఫర్టిలైజర్స్ పంచముఖి ట్రేడర్స్ వారికి 12.6 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని తెలిపారు. అలాగే నందవరం మండలం నందవరం మండలం శివ కిరణ్ ట్రేడర్స్ నాగలదిన్నె వారికి 12.6 మెట్రిక్ టన్నులు,మన అగ్రి స్టోర్ నందవరం వారికి 12.3 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, మంత్రాలయం మండలం బాలాజీ ఎంటర్ప్రైజెస్



వారికి 12.6 మెట్రిక్ టన్నులు ,లక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ వారికి 12.6 టన్నుల యూరియా రావడం జరిగిందని, అలాగే గోనెగండ్ల మండలం ఎర్రబాడు రైతు సేవా కేంద్రానికి 12.6 టన్నులు, పుట్టపాశం రైతు సేవ కేంద్రానికి 12.6 టన్నులు, కైరవాడి రైతుసేవ కేంద్రానికి 12.6 టన్నులు అల్వాల రైతు సేవ కేంద్రానికి 12.6 మెట్రిక్ టన్నులు రావడం జరిగిందని, ఎమ్మిగనూరు మండలం బనవాసి రైతు సేవ కేంద్రానికి 12.6 టన్నులు, ఏనుగుబాల రైతు సేవ కేంద్రానికి 12.6 మెట్రిక్ టన్నులు,కోటెకల్ రైతు సేవా కేంద్రానికి 12.6 టన్నులు, నందవరం మండలం హాలహర్వి రైతుసేవ కేంద్రానికి 12.6 మెట్రిక్ టన్నులు, గురజాల రైతు సేవ కేంద్రానికి 12.6 టన్నులు, కనకవీడు రైతు సేవ కేంద్రానికి 12.6 టన్నుల యూరియా రావడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందకుండా యూరియా తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని,ఎరువుల డీలర్స్ కూడా ప్రతి రైతుకు పంట విస్తీర్ణం బట్టి యూరియా బస్తాలు ఇవ్వాలని,మూడు బస్తాలకు మించి ఇవ్వకూడదని తెలిపారు.రైతులు ఇచ్చిన రైతుల ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ తప్పకుండ తీసుకోవాలని,ఎరువుల అమ్మకాలు ఇ పాస్ యంత్రాల ద్వారా మాత్రమే చెయ్యాలని సూచించారు. అలాగే ఉల్లి సాగు చేసిన రైతులు ముందస్తుగా కోతలు కోయకుండా ఉల్లిగడ్డ సరిఅయిన సైజు వచ్చిన తర్వాతనే కోతలు కోయవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ముందుగా కోస్తే గడ్డ చిన్నగా ఉండి, ధర తక్కువగా పలుకుతుంది కాబట్టి ఉల్లి పంట పూర్తి కాలం అయిన తర్వాతనే కోతలు కోసి మార్కెట్లో ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాలు 1200 రూపాయలకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు.

# 11వ రోజు గణనాథుని శోభాయాత్ర, నిమ్మజ్జనం 'సుఖాంతం'

- కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ




**సి కే న్యూస్ సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 07,** జిల్లా వ్యాప్తంగా 11వ రోజు గణనాథుని శోభాయాత్ర, నిమ్మజ్జనం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి గణపతి మండపాల నిర్వాహకుల, హిందూ సంఘాల నాయకులు, మిలాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీ ల కీలకపాత్ర వుందని వారి సహకారం మంచి పరిణామం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణపతి ఉత్సవాలు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎంతో సంతోషంగా, ఆనందోత్సాహాల నడుమ కుల మతాలకు అతీతంగా జరిగాయని, 11 రోజులపాటు పూర్తి నిబద్ధతో విధులు నిర్వర్తించి, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసినందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రశాంతంగా గణపతి ఉత్సవాలను పూర్తి చేయడానికి సహకరించిన జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులకు, ఎస్పీ గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**సి కే న్యూస్ హనుమకొండ జిల్లా** చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగం అయ్యాయి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించారు.

విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని మెచ్చిన దాస్యం వినయ్ భాస్కర్ గారు ఆ చిన్నారుల మండపాన్ని ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు.

కాగా ఆ చిన్నారులను ఆదివారం రోజున వడ్డేపల్లి ఇంటికి పిలిపించి వారిని అభినందించారు

ఆ చిన్నారులతో ముచ్చటించారు

చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు

చిన్నారులకు బహుమతిగా జామెట్రి బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్, చాకొలెట్స్ అందించారు.



అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ...

పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు

విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు

కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ఠ, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష్, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# హుస్సేన్ సాగర్ పైన రావి నారాయణ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..

- ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...
- సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి..




**సి కే న్యూస్ ఎల్బీనగర్, సెప్టెంబర్ 07** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆర్ఎన్ఆర్ ఫెజ్ – 2 సిపిఐ పార్టీ కార్యాలయంలో అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నివాళులర్పించారు. ఈ నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి, కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి హాజరై రావి నారాయణ రెడ్డి లు చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో నలిగిపోతు చిత్రహింసలకు గురవుతున్న తెలంగాణ ప్రజలని నిజాం పాలనా నుండి విముక్తి చేయటం కొరకు ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షునిగా రవి నారాయణ రెడ్డి రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి నిజాంని తెలంగాణ ప్రాంతం నుండి పారిపోయేలా చేయటంలో రావి నారాయణ రెడ్డి పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణలో నిజాం ప్రభుత్వం నుండి మూడు వేలకు పైగా గ్రామాలని విముక్తి చేసిన ఘనత సాయుధ పోరాటాదే అని అలాగే పది లక్షల ఎకరాలకి పైగా భూములను పంచిన ఘనత కూడా సాయుధ పోరాటానిదే అని కొనియాడారు. నల్లగొండ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసి మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్ల మెజార్టీ సాధించిన రావి నారాయణ రెడ్డి చేతుల మీదుగానే నాటి పార్లమెంటు ని ప్రారంభించటం తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులందరికీ కూడా గర్వకారణమని అన్నారు. ఆయనకి సముచిత గౌరవం ఇస్తూ రావి నారాయణరెడ్డి పేరు మీద రెండు కాలనీలు ఏర్పాటు చేసి ఇప్పుడు మూడో భూ పోరాటానికి కూడా ఆయనే పేరే పేట్టుకోవటం జరిగింది అని అన్నారు. యువతకి రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వటం కోసం స్వచ్ఛందంగా రాజకీయాల నుండి విరమణ తీసుకుని అందరికి ఆదర్శంగా నిలిచారాని అన్నారు. అనంతరం ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ.. రావినారాయణ రెడ్డి పోరాటం, ఆయన గొప్పతనం గురించి నేటి యువత తెలుసుకోవటం కొరకు పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చాలని అలాగే హుస్సేన్ సాగర్ పైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు వచ్చే ఏడాది ఆయన వర్ధంతి నాటికి రావి నారాయణరెడ్డి చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, సిపిఐ పార్టీ నాయకులు కాటి అరుణ, వట్టి నవనీత, దాసరి ప్రసాద్, యేశాలి నర్సింహా, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, పేరాల గోపి, సుధాకర్, గడ్డం నరసింహ, నన్నే సాబ్, దేవమ్మ, ఆవుల యాదగిరి, రాఘవేంద్ర, వీరేష్, వినోద్ నాయక్, ప్రియా, అన్నపూర్ణ, రవళి, అశోక్ నీలా, ప్రవీణ్, శీను, పాండు, బాల్ రెడ్డి, సైదులు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు ను జయప్రదం చేయండి



పోస్టర్ ను విడుదల చేసిన బుట్టా రేణుక

**సి కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07,** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక తెలిపారు. ఆదివారం స్థానిక శిల్పా ఎస్టేట్ కాలని లోని వైకాపా కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ను బుట్టా రేణుక,బుట్టా నీలకంఠప్ప విడుదల చేశారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మీడియా సమావేశంలో మాట్లాడారు.వైసిపి అధ్వర్యంలో సెప్టంబర్ 9 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు.ఆదోని లోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే శాంతి యుత నిరసన ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో రైతుకు కు కష్టకాలం ఉంది .ఎరువులు, యూరియా విత్తనాలు దొరకక అల్లాడుతున్నారు. ఎరువుల కోసం రైతులు క్యూ లైన్ లో నిల్చుంటే బఫె బోజనాలు కోసం రైతులు ఉన్నారని మంత్రి అవమానించడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

# రాజీవ్ గృహకల్పాలో మోగిన సంక్షేమ సంఘం ఎన్నికల నగార......

**సి కే న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పా సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ మరియు గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెల్లోపు పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష, కార్యదర్శుల పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.



## కేసీఆర్ కుంగిపోయారా...
## పార్టీపై గులాబీ బాస్ పట్టుకోల్పోయారా?

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది.

**మంచిరోజులని భావిస్తే...**

నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సదలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు.

**కవిత విమర్శలతో...**

తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపోయింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు.

**కోటరీ అవాస్తవమే...**

నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# గం‘జాయ్ ఊబి’

ఆనందంలో ఓలలాడుతామనే అపోహా, ఉత్సుకతో.. సామర్థ్యం పుంజుకుంటుందన్న అత్యాశో, తోటివారి ప్రోద్బలమో.. కారణమేదైనా మనదగ్గర గంజాయి వాడకం ఎక్కువైందన్న మాట వాస్తవం. ముఖ్యంగా యువత దీనికి బాగా లొంగిపోతున్నారు. కాలేజీ విద్యార్థుల్లో 6 నుంచి 30 శాతం మంది దీని రుచికి మరిగినవారేనని అధ్యయనాలు చెబుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ భవిత మత్తులో మునిగిపోయినట్టే.

కౌమార, యవ్వన దశలో మెదడులో చాలా మార్పులు జరుగుతుంటాయి. ఇది 25 ఏళ్ల వరకూ వృద్ధి చెందుతూనే వస్తుంది మరి. యువతీ యువకులుగా మారుతున్న క్రమంలో విద్య, ఉద్యోగ, సమాజ పరంగా సవాళ్లను ఎదుర్కోవాల్సిన తరుణంలో తప్పటడుగు వేస్తే జీవితం గాడి తప్పుతుంది. ఇలాంటి సమయంలో మెదడును లోబరచుకునే గంజాయి వలలో చిక్కితే ఇంకేమైనా ఉందా? చిన్న వయసులో దీని ప్రభావం మరింత ఎక్కువగా పడుతుంది. కొద్దిగా వాడినా దీర్ఘకాలం దుష్ప్రభావాలు వెంటాడుతూ వస్తాయి. అయితే మనదగ్గర సగటున 18.4 ఏళ్లలోనే గంజాయికి అలవడుతుండటం దురదృష్టకరం.

### సమస్యల వల

గంజాయి మూలంగా మెదడులో భావోద్వేగాలను అదుపులో ఉంచే అమిగ్దల.. పనులను చేయటానికి, నిర్ణయాలు తీసుకోవటానికి తోడ్పడే ప్రిఫ్రాంటల్ కార్టెక్స్ భాగాల ఎదుగుదల బాగా కుంటుపడుతుంది. ఇది రకరకాల సమస్యలకు దారితీస్తుంది.

**ఏకాగ్రత దెబ్బతినటం:** గంజాయి మత్తులో ఉన్నప్పుడు ఆలోచనలు కోటలు దాటుతుంటాయి. ఏవేవో గొప్ప గొప్ప కార్యాలు చేస్తామని కోతలు కోస్తుంటారు. కానీ వాస్తవం వేరు. ఏకాగ్రత కొరవడటం వల్ల చదువులు దెబ్బతింటూ వస్తుంటాయి. మిగతావారి కన్నా తక్కువ మార్కులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది. లక్ష్యం కోసం పోరాడే, పాటుపడే గుణం కోల్పోవచ్చు. ఫలితంగా ఉద్యోగ, వ్యాపారాల్లో రాణించలేక దిగువ స్థాయిలోనే ఉండిపోతారు.

**అనుచిత సాహసాలు, ప్రమాదాలు:** మెదడులో కార్యనిర్వాహక, కదలికలను నియంత్రించే వ్యవస్థలు ప్రభావితం కావటం వల్ల నిర్ణయాలు తీసుకునే శక్తి సన్నగిల్లుతుంది. దీంతో అనుచిత పనులకు, సాహసాలకు ఒడిగడుతుంటారు. ప్రమాదాల బారినపడుతుంటారు. గంజాయి వాడేవారికి రోడ్డు ప్రమాదాల ముప్పు 8–9 రెట్లు ఎక్కువ. అనుచిత లైంగిక కార్యకలాపాలకూ పాల్పొడొచ్చు. ఫలితంగా ఇన్‌ఫెక్షన్లు, అవాంఛిత గర్భాలు రావొచ్చు.

**మానసిక సమస్యలు:** గంజాయి వ్యసనం ఆందోళన, కుంగుబాటు, ఆత్మహత్య ఆలోచనలనూ ప్రేరేపిస్తుంది. మానసిక బలహీనతకూ దారితీస్తుంది.

**తీవ్ర జబ్బులు:** గంజాయిని పొగ రూపంలో తీసుకుంటే సిగరెట్ల మాదిరిగానే గుండెజబ్బు, పక్షవాతం, క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది. ఆకు, పువ్వు భాగాల్లో ఉండే ఫంగస్, రసాయనాలు గాలి గదుల లోపలి పైపొర మీద నేరుగా ప్రభావం చూపుతాయి. ఇది బ్రాంకైటిస్, ఆస్థమా వంటి జబ్బులకూ దారితీస్తుంది. గంజాయితో ఊపిరితిత్తి క్యాన్సర్ ముప్పు 1.5 రెట్లు ఎక్కువగా ఉంటుండటం గమనార్హం.


**ఇతర దురలవాట్లు:** గంజాయి మూలంగా ఇతర మాదకద్రవ్యాల అలవాటూ కావొచ్చు. ఇది మరింత ప్రమాదకరం.

### నమిలి తీసుకుంటే మరింత ప్రమాదం

ఇప్పుడు చాక్లెట్లు, బ్రౌనీస్, కేక్స్, పకోడీల రూపంలోనూ గంజాయిని తీసుకుంటున్నారు. ఇదింకా ప్రమాదకరం. నమిలి తిన్నట్టయితే ఒంట్లో ఎక్కువసేపు ఉంటుంది. అతిగానూ తీసుకునే ప్రమాదముంది. పొగ రూపంలోని గంజాయి నిమిషాల్లోనే మెదడు మీద ప్రభావం చూపుతుంది. అదే చాక్లెట్ల రూపం లోనైతే అరగంట నుంచి గంట వరకూ పట్టొచ్చు. దీంతో ప్రభావమేమీ చూపటం లేదని ఎక్కువెక్కువగా తీసుకుంటారు.

### బయట పడేయొచ్చు

గంజాయి వ్యసనం నుంచి బయటపడేసే మార్గం లేకపోలేదు. అనుమానం వచ్చిన వెంటనే మానసిక నిపుణులను సంప్రదించాలి. ఇది చాలా ముఖ్యం. ఆయా లక్షణాలను బట్టి వ్యసనానికి లోనయ్యారో, లేదో గుర్తిస్తారు. ఏ వయసులో ఆరంభించారు? ఎంత మొత్తం తీసుకుంటున్నారు? ప్రవర్తనలో వచ్చిన మార్పులేంటి? దుష్ప్రభావాలు, మానసిక సమస్యలు ఎప్పుడు మొదలయ్యాయి? అనేవి నిశితంగా విశ్లేషిస్తారు.



ప్రస్తుత మానసిక స్థితిని బట్టి మెదడు ఎంతవరకు ప్రభావితమైందో అంచనా వేస్తారు. వీటన్నింటి ఆధారంగా చికిత్సను నిర్ణయిస్తారు.

ముందుగా అవగాహన కలిగించేలా, మూడ్ మెరుగుపడేలా కౌన్సెలింగ్ ఇస్తారు. ప్రతికూల భావనల నుంచి మనసును మళ్లించి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవటానికి తోడ్పడే పద్ధతులను, వ్యూహాలను నేర్పిస్తారు.

ఏడీహెచ్‌డీ, సాహసాలకు ఒడిగట్టే స్వభావం వంటి ఇతరత్రా ప్రవర్తన సమస్యలేవైనా ఉన్నట్టయితే వాటికీ చికిత్స చేస్తారు.

గంజాయిని మానేసినప్పుడు మొదట్లో కొన్ని వారాల పాటు విత్‌డ్రాయల్ లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇవి రెండు వారాల వరకూ తీవ్రంగా ఉంటాయి. అందువల్ల వీటిని తగ్గించటానికి సంతోషాన్ని కలిగించే మందులు అవసరమవుతాయి. తాము చేసే పనులతోనే ఆనందాన్ని పొందే గుణం అలవడే వరకూ వీటిని వేసుకోవాల్సి ఉంటుంది.

కౌన్సెలింగ్, మందులతోనే చాలావరకూ బాగుపడే అవకాశముంది. అయితే దీన్ని ఏదో ఒకరోజు సమస్యగా భావించరాదు. దీర్ఘకాలిక జబ్బు మాదిరిగా ఎక్కువకాలం చికిత్స అవసరమని గుర్తించాలి. సమస్య మరీ తీవ్రంగా ఉన్నవారిని కొద్దికాలం ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాల్సి వస్తుంది.

### లోబరచుకుంటుంది జాగ్రత్త

పొగ, మద్యం మాదిరిగానే గంజాయి కూడా వ్యవసనానికి దారితీస్తుంది. దీనికి కారణం మెదడును ఉత్తేజితం చేసే డెల్టా–9–టెట్రాహైడ్రోకెన్నబినాల్ రసాయనం. ఇది డొపమిన్ వంటి రసాయనాల విడుదలను ప్రేరేపించి, కృత్రిమ ఆనందాన్ని కలిగిస్తుంది. దాని కోసం తహతహలాడేలా చేస్తుంది. ఏం చేసైనా దాన్ని పొందాలనే కోరిక కలగజేస్తుంది. ఇదే వ్యసనం. చిన్న వయసులో గంజాయి రుచికి అలవడితే వ్యసనంగా మారే అవకాశం రెండు రెట్లు ఎక్కువ!

### అలవాటును అనుమానించేదెలా?

హఠాత్తుగా కొత్త కొత్త పరిచయాలు ఏర్పడటం

ఫోన్‌లో రహస్యంగా, అర్ధరాత్రుల్లో చాటింగ్

శుభ్రతను పట్టించుకోకపోవటం, మురికి దుస్తులను ధరించటం

ఎక్కువగా చిరాకు పడటం, కోపం తెచ్చుకోవటం

గతంలో ఇష్టమైన పనుల మీద ధ్యాస పెట్టకపోవటం

రాత్రనకా పగలకనకా ఎక్కువసేపు స్నేహితులతోనే ఉండిపోవటం

తరచూ ఎర్రబడిన కళ్లతో కనిపించటం

కళ్లు మగతగా, మూతపడినట్టుగా అనిపించటం

దుస్తులు కుళ్లిపోయినట్టుగా ఒకమాదిరి వాసన వేయటం

చర్మం మీద నూనె, టింక్చర్ రాసుకున్నట్టుగా మరకలు

చాటింగ్‌లో షాటర్, డంబ్ వంటి సంకేత పదాలు వాడటం

అసాధారణ మతిమరుపు.

జేబుల్లో, బ్యాగుల్లో పైపులు, లైటర్లు, రోలింగ్ పేపర్ల వంటివి ఉండటం

వేళకాని వేళ ఇంటికి రావటం

మామూలుగా కన్నా అతిగా తినటం

చేతికిచ్చిన డబ్బుకు లెక్క చెప్ప లేకపోవటం, డబ్బులు దొంగిలించటం

కొన్నిసార్లు పెద్దమొత్తంలో డబ్బు ఖర్చుపెట్టటం.

బ్యాంకు ఖాతా లేదా కార్డుల ద్వారా ఎక్కువగా లావాదేవీలు జరగటం.

ఇలాంటివి గమనిస్తే తల్లిదండ్రులు వెంటనే అనుమానించాలి. వారితో మనసు విప్పి మాట్లాడాలి. అలాగని తగాదా పెట్టుకోవద్దు. అన్నింటికన్నా ఇల్లే సురక్షితమైందనే వాతావరణం సృష్టించాలి. తప్పుడు పనులు చేస్తే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని అవగతమయ్యేలా చూడాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలేంటో తెలుసుకోవాలి. వాటిని పరిష్కరించటానికి గంజాయి మార్గం కాదని నచ్చజెప్పాలి. నలుగురితో కలవటానికి, ధైర్యంగా మెలగటానికి అది అవసరం లేదని అర్థమయ్యేలా చెప్పాలి. పార్టీల్లో, వేడుకల్లో సంగీతం వింటూ, డ్యాన్స్ చేస్తూ, రుచికరమైన వంటకాలు తింటూ కూడా ఆనందాన్ని పొందొచ్చని.. ఇందుకు మాదక ద్రవ్యాలు మార్గం కాదనే సంగతిని బలంగా, మనసుకు హత్తుకునేలా తెలియజేయాలి. దీంతోనే కొందరు మారొచ్చు.

# వయసు మందకొడి

వయసుతో పాటు కదలికలు, చురుకుదనం తగ్గటం వంటి మార్పులు సహజమే. అయినప్పటికీ ఇందుకు జబ్బులేవైనా కారణమవుతున్నాయేమో చూడటమూ ముఖ్యమే. ఉదాహరణకు– కొద్దికాలంలోనే మందగొడిగా తయారైనా, తీవ్రమవుతున్నా ఆలోచించాల్సిందే. వృద్ధాప్యం ముంచుకొస్తున్నకొద్దీ చురుకైన, సమన్వయంతో కూడిన కదలికల మీద చాలా అంశాలు ప్రభావం చూపుతాయి మరి.

వినికిడి, చూపు, స్పర్శ తగ్గటం: వినికిడి లోపం.. చూపు తగ్గటం, చుట్టుపక్కల దృశ్యాలు సరిగా కనిపించకపోవటం, లోతు తెలియక పోవటం.. చేతులు, పాదాల్లో స్పర్శజ్ఞానం తగ్గటం కదలికల మీద గణనీయమైన ప్రభావం చూపుతాయి.

నాడీ వ్యవస్థ మార్పులు: మెదడు, వెన్నెపాము.. స్పర్శ, చలన నాడులు మారటం మూలంగా విశదీకరణ వేగం నెమ్మదిస్తుంది. అడ్డంకులకు, ఆటంకాలకు ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గుముఖం పడుతుంది.

కండర బలం, శక్తి, సాగే గుణం తగ్గటం: వృద్ధులు శరీర నియంత్రణ మీద పట్టు కోల్పోతుంటారు. అటక మీద వస్తువులను పెడుతున్నప్పుడు అవి చేతుల్లోంచి జారిపోవటమూ చూస్తుంటాం. దీనికి కారణం కండరాలు మునుపటిలా ఆయా పనులకు అనుగుణంగా సహకరించకపోవటమే.

తూలిపోవటం: శరీరం స్థిరంగా ఉండే ప్రక్రియ చాలా సున్నితమైంది. ఇందుకు లోపలి చెవి, మెదడులోని భాగాలు సహకరిస్తుంటాయి. వయసు మీద పడుతున్నప్పుడు ఇవి అంత సమర్థంగా పనిచెయ్యవు. దీంతో తూలిపోయే ముప్పు ఎక్కువ.

మందులు: కొన్నిరకాల యాంటీహిస్టమిన్లతో మగత రావటం, కొన్ని రక్తపోటు మందులతో తల తిప్పటం, తేలిపోవటం వంటివీ చురుకుదనం తగ్గేలా చేయొచ్చు.


ఏకాగ్రత కొరవడటం: దీని మూలంగా వస్తువులు జారిపోవటం, దేనికో ఒకదానికి ఢీకొనటం, కింద పడిపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి.

జబ్బుల ప్రభావం: కీళ్లనొప్పి, మధుమేహం, పార్కిన్సన్స్ వంటి దీర్ఘకాల జబ్బులూ మందకొడితనం మరింత ఎక్కువయ్యేలా చేస్తాయి.

### జాగ్రత్తలు అవసరం

వయసుతో పాటు తలెత్తే ఇలాంటి మార్పుల్లో చాలావాటిని వెనక్కి తిప్పటం సాధ్యం కాదు. అయినప్పటికీ చురుకుదనం పెంచుకోవటానికి, గాయాలు కాకుండా చూసుకోవటానికి మార్గాలు లేకపోలేదు.

చేతి పట్టు బలాన్ని పెంచుకోవటానికి, చలన నైపుణ్యాలను మెరుగుపరచుకోవటానికి ప్రయత్నించాలి. టెన్నిస్ బంతిని రోజుకు రెండు, మూడు సార్లు నొక్కటం.. తరచూ వేళ్లను



మృదువుగా సాగదీయటం.. చొక్కా గుండీలను పెట్టటం, తీయటం.. జిగ్‌సా పజిళ్లు పూరించటం వంటివి ఇందుకు తోడ్పడతాయి.

శారీరకంగా చురుకుగా ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వీటిల్లో శరీరాన్ని స్థిరంగా ఉంచటానికి తోడ్పడే యోగా వంటివీ ఉండేలా చూసుకోవాలి. వారానికి రెండు మూడు సార్లు రబ్బరు పట్టీలను లాగటం వంటివీ చేయాలి. ఇవి కండరాలు బలంగా ఉండటానికి తోడ్పడతాయి. గాఢ నిద్రకు ప్రాధాన్యమివ్వాలి. ఎందుకంటే కంటి నిండా నిద్ర పట్టకపోతే ఏకాగ్రత, స్థిరత్వం తగ్గుతాయి. దీంతో మందకొడితనం ఎక్కువయ్యే అవకాశముంది.

# స్పిరిట్ పై కొత్త ప్రచారం.. ప్రభాస్తో సందీప్ ఆ జానర్ సినిమా తీస్తున్నారా?



రెబల్ స్టార్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. ఫ్యాన్స్ ఎక్కువ మంచి వెయిట్ చేస్తుంది మాత్రం సందీప్ రెడ్డి వంగ స్పిరిట్ సినిమా కోసమే. ఈ సినిమా ఎప్పుడో కన్ఫార్మ్ అయినప్పటికీ.. ఇంకా పట్టాలెక్కలేదు. ప్రభాస్ వేరే ప్రాజెక్ట్ లతో హీజీగా ఉండడంతో స్పిరిట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమా పెండింగ్ పాటల షూటింగ్ కోసం గ్రీస్ వెళ్లనున్నారు. ఈ షూటింగ్ పూర్తైన తర్వాత ఆయన స్పిరిట్ కు ఫుల్ టైమ్ కేటాయించనున్నారు. సెప్టెంబర్ లో షూటింగ్ ప్రారంభం కానుందని డైరెక్టర్ సందీప్ ఇప్పటికే చెప్పినా.. ఇంకా సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలో హిందీ మీడియాలో స్పిరిట్ జానర్, కథాంశంపై పలు ఆసక్తికర కథనాలు బయటకు వచ్చాయి. బాలీవుడ్ సినీ ప్రముఖ వెబ్ సైట్ హంగామా తన నివేదికలో ప్రభాస్ స్పిరిట్ గురించి రాసుకొచ్చింది. ప్రభాస్ హీరోగా సందీప్ స్పిరిట్ సినిమాను భయానకమైన హార్రర్ థ్రిల్లర్ గా రూపొందించనున్నారని.. ఇది అచ్చం ఎమ్ నైట్ శ్యామలన్ సినిమాలను పోలి ఉంటుందని రిపోర్ట్ లో పేర్కొంది. అయితే మొదట్నుంచి స్పిరిట్ పవర్ ఫుల్ పోలీసు కథ అని.. ఇందులో డార్లింగ్ పోలీసు పాత్ర చేయనున్నారని ప్రచారం సాగింది. ఇదో ఇంటర్నేషనల్ సిండికేట్ జానర్ లో తెరకెక్కుతుందని తెలిసింది. కానీ, తాజా రిపోర్ట్ మాత్రం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. దీంతో ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఆల్రెడీ ప్రభాస్ ప్రస్తుతం రాజాసాబ్ చేస్తున్నారు. ఇది కామెడీ హర్రర్ జానర్ లోనే తెరకెక్కుతుంది. అలాంటింది బ్యాక్ టు బ్యాక్ రెండు ఒకే జానర్ సినిమాలు ఎందుకు చేస్తాడని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ స్టోరీపై గతంలోనే దర్శకుడు సందీప్ చెప్పారు. ఇది శక్తిమంతమైన పోలీసు కథ అని అన్నారు. కానీ, లేటెస్ట్ బాలీవుడ్ రిపోర్ట్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉండడంతో ఫ్యాన్స్ చిన్న కన్ ఫ్యూజన్ లో పడ్డారు.కాగా, ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటించనుంది. ఇటీవలే ఆమెను ఎంపికచేస్తూ.. మేకర్స్ అధికారికంగా ప్రకటన చేశారు. ఇర భద్రకాళీ, టీ సిరీస్ బ్యానర్లపై ప్రణయ్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ సందీప్ ప్రీ ప్రొడక్షన్ పనులు, స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఇక షూటింగ్ పై త్వరలోనే క్లారిటీ రానుంది.

## అన్ను చీరలో చక్కదనాన్ని పునర్నిర్వచించింది



## యాషిక ఆనంద్ అప్రయత్నంగా చిక్ ఆల్-బ్లాక్ ఎన్‌సెంబుల్‌లో స్టన్స్



# నాగచైతన్య.. మరోసారి జోష్ స్టైల్ లో



జోష్ సినిమాతో అక్కినేని ఇంటి నుంచి ముడో తరం హీరోగా నాగచైతన్య ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. అన్నో అంచనాలతో చైతు సినీ రంగంలోకి వచ్చారు. అలా ఆయన తెరంగేట్రం చేసి అప్పుడే 16ఏళ్లు పూర్తయ్యాయి. ఈ కెరీర్ లో ఎన్నో ఆటు పోట్లు ఎదురైనా చైతు బలంగా నిలబడ్డారు. జోష్ సినిమాతో ఫర్వాలేదనిపించిన ఆయన.. రెండో సినిమా ఏమాయ చేసావెతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఈ సినిమా చైతన్య కెరీర్ లో మైలురాయిగా మిగిలిపోయింది. ఆ తర్వాత 100% లవ్, మనం, ఒక లైలా కోసం, ప్రేమమ్, బంగార్రాజు, లవ్ స్టోరీ ఇలా మంచి విజయాల్ని సొంతం చేసుకొన్నారు. ఇక ఇటీవల తండేల్ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు నాగ చైతన్య. ప్రస్తుతం చైతూ.. కెరీర్‌లో 24వ చిత్రం చేస్తున్నారు.

NC24 ప్రాజెక్ట్ టైటిల్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. విరూపాక్ష ఫేమ్ కార్తిక్ దండు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే తనకు కెరీర్ లో జోష్ సినిమా మంచి క్రేజ్ సంపాదించి పెట్టింది. కాలేజీ స్టూడెంట్ పాత్రలో చైతూ ఆకట్టుకున్నాడు. సినిమాలోని డైలాగులు, కాలేజీ పాలిటిక్స్, చెబితే వినేవాడు అసలు స్టూడెంటే కాదు.. అనే డైలాగ్ ఇవన్నీ సినిమాను స్పెషల్ గా చూపించాయి. విద్యార్థిగా జోష్ సినిమా నాగచైతన్య నటనకు సైతం మంచి మార్కులు పడ్డాయి. కానీ, జోష్ తర్వాత నాగచైతన్య ట్రాక్ మార్చేశారు. ఆ తర్వాత అన్నీ ఫీల్ గుడ్ లవ్ స్టోరీలు, ఫ్యామిలీ ఎంటర్టైనర్ లోనే కనిపించారు. కొత్త పాత్రలు ట్రై చేయలేదు. అందుకే మరోసారి చైతన్య స్టూడెంట్ పాత్రలో కనిపించిన ఫ్యాన్స్ కు కనువిందు చేయాలని భావిస్తున్నారట. తన కెరీర్ లో రానున్న సినిమాలో పవర్ఫుల్ స్టూడెంట్ రోల్ సో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. దీనికి సంబంధించి చైతు స్టోరీ కూడా విని, ఫైనలైజ్ చేశారని సమాచారం.

తన అప్ కమింగ్ సినిమాల్లో ఎన్ సీ 24తోపాటు, ఈ స్టూడెంట్ రోల్ సినిమా కూడా ఉందట. అయితే ఈ సినిమా తెరకెక్కించే డైరెక్టర్, ప్రొడక్షన్ బ్యానర్ వివరాలు ఇంకా బయటకు రాలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. కానీ ఏది ఏమైనా నాగచైతన్య మరోసారి స్టూడెంట్ రోల్ లో కనిపించనున్నాడన్న వార్త బయటకు రాగానే.. అక్కినేని ఫ్యాన్స్ లో సరికొత్త జోష్ వచ్చింది.